బాధపడ్డాను, అలాంటి వెంకుబాబుకోసం చలపతి ఇంత రాత్రివేళ తలనొప్పి మాత్రలకోసం ఒంటరిగా టౌనులోకి వెళ్తున్నాడు మరి!

'అంతదూరం ఒక్కడివీ వెళ్తావా?'

'పరవాలేదండీ. ఒంటరిగా నడవడం నాకు అలవాటే' అంటూ వెళ్లిపోయాడు చలపతి.

అతను వెళ్లినతర్వాత హరి అన్నాడు: 'మనంచూట్టం లేదుగాని, వెంకుబాబు చలపతిచేత కాళ్ళు పట్టించుకున్నా పట్టించుకోగలడు.'

'దారుణం. చలపతి ఇవన్నీ ఎందుకు సహిస్తున్నాడు? ఇతగాడ్ని ఆ వెంకుబాబేమైనా పెట్టిపోషిస్తున్నాడా, జులుం చెలాయించడానికి?'

'పోషించనవసరంలేదు బ్రదర్! దిసీజ్ బిజినెస్. చలపతికి సంబంధించిన వ్యక్తిగత విషయం వెంకుబాబుకు తెలుసు. ఆ విషయం నలుగురికీ తెలియడం చలపతికి ఇష్టంలేదు. వెంకుబాబు ఆ విషయాన్ని ఎక్కడ బయట పెడ్తాడోనని భయం చలపతికి. అతనిలోని ఆ బలహీనతను వెంకుబాబు ఉపయోగించుకుంటున్నాడు.

'ఏంవిటో, అంతరహస్యమైన వ్యక్తిగత విషయాలు!'

'చలపతి ఎప్పుడూ పైజామా ఎందుకు వేసుకుంటాడు? అందరిలా సాయంత్రం గేమ్స్ ఆడుకోడానికి రాడేం? వారానికి ఒకటి రెండుసార్లు టౌనుకు వెళ్ళి, పొద్దుపోయిందాకా ఏంచేస్తూవుంటాడు? ఈ ప్రశ్నలకు జవాబులోవుంది ఆ

ఆ తర్వాత చలపతిని ఐదు సంవత్సరాలు 'డిబార్' చేశారని తెలిసింది.

వేసవి శలవులు అయింతర్వాత కాలేజీలు తెరిచారు. డిగ్రీ క్లాసులో చేరాలని వచ్చినవాళ్ళలో వెంకటబాబుకూడా కన్పించాడు.

'చలపతి మీవూళ్లో వున్నాడా?' అని అడిగేను, వెంకటబాబును.

'మావూరికి వెళ్ళలేదుట వాడు. ఇప్పు డెక్కడున్నాడో కూడా తెలీదు. పాపం వాళ్ళనాయన కలరావచ్చి చని పోయాడు. మావూరు వచ్చివుంటే వాడికీ కలరా వచ్చేది' వెకిలిగా నవ్వేడు వెంకటబాబు.

'చాలా దారుణంగా మాట్లాడేస్తున్నారు మీరు' అన్నాను.

'ఈరోజుల్లో ఉన్నయథార్థాన్ని చెప్తే దారుణమనే వాళ్ళని మిమ్మల్నే చూశాను. నేనలా ఎందుకన్నానో మీకేం తెలుసు? వాడికా బోదకాలు ఎందుకొచ్చిందను కున్నారు? వాళ్ళనాన్నమూలాన్నే. వాళ్ళనాన్నకు రెండు కాళ్ళూ బోద. వాళ్ళనాన్న మావూళ్ళో వీధుబూడ్చేవాడు మేష్టారూ. అప్పుడప్పుడూ ప్రెసిడెంటుగారింటి పాకీదొడ్డి కూడా వూడ్చేవాడు. చలపతికూడా చిన్నతనంలో తండ్రి ఉద్యోగంచేసి వుండడంటారా? అందుకే వాడికా వయసులో బోదకాలు. డామిట్ అది చూస్తేనే నాకసహ్యం. పాపం వాళ్లనాన్న ఎలాగైనా కొడుకుని పైచదువులు చదివించా

